APTEL/26/A4269

అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ బుధవారం 18 నవంబర్ 2026 సంపుటి: 01 సంచిక :171 పేజీలు : 04 వెల: 2-00/-

అక్వాన్ ఎఫెక్ట్.. నెల్లూరులో 200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం



బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'అక్వాన్' తుపాను

సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం

విశాఖకు 670 కి.మీ, మచిలీపట్నానికి 660 కి.మీ దూరంలో కేంద్రీకృతం

గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదలిక

కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ

అమరావతి : దక్షిణ, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను మరింత బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదిలిన ఈ తుపాను, మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రస్తుతానికి ఇది చెన్నైకి 610 కిలోమీటర్లు, మిగతా..2లో

కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు.. అభయహస్తం కాస్తా శూన్యహస్తమైంది



కాంగ్రెస్ మేనిఫెస్టోను మోసాల చిట్టాగా అభివర్ణించిన హరీశ్‌రావు

పవిత్ర గ్రంథాల మీద చేసిన ప్రమాణాలను గాలికొదిలేశారని విమర్శలు

38 క్యాబినెట్ భేటీలు జరిగినా 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఏదని ప్రశ్న

ఇచ్చిన హామీలపై రేవంత్ రెడ్డి, ఖర్గే సమాధానం చెప్పాలని డిమాండ్

మోసపూరిత పాలనపై ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరిగ్గా మూడేళ్ల క్రితం విడుదల చేసిన మేనిఫెస్టోను మోసాల చిట్టాగా మార్చేశారని 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. ప్రజలకు అండగా ఉంటామని చెప్పిన 'అభయహస్తం' కాస్తా, నేడు ప్రజలకు ఏమీ ఇవ్వని 'మొండిహస్తం', 'శూన్యహస్తం'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. మిగతా..2లో

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత..
ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా



- అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు.

అమరావతి, నవంబర్ 17: అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. ఈ ఘటనపై ప్రజారోగ్య సంచాలకుడు ఆర్. వెంకటరమణ, జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గత రాత్రి భోజనంలో సాంబారు తిన్న తర్వాత సుమారు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రికి అధికారులు వివరించారు.

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ..
ఏపీకి సాయంపై కీలక చర్చ

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు భేటీ
- రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై చర్చ
- తుపాను నష్టాలకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
- నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే పంపామని వెల్లడి





అమరావతి : సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన కేంద్ర మంత్రితో చర్చించారు. ముఖ్యంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు ప్రతిపాదనలు అమలు చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని, తుపానుల వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఇటీవల రాష్ట్రంలో అర్నబ్, మిగతా..2లో

బ్లో అవుట్ ఘటన.. తక్షణమే సేఫ్టీ ఆడిట్
నిర్వహించాలన్న డిప్యూటీ సీఎం పవన్



- కోనసీమ జిల్లాలో బ్లో అవుట్ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు.
- ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.
- వరుస బ్లో అవుట్ ఘటనల నేపథ్యంలో భద్రతా చర్యలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు.

క్వాడ్ భేటీకి మోదీ..
ఇండో-పసిఫిక్ భద్రతపై కీలక చర్చలు

ప్రధాని నరేంద్ర మోదీ ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో అడుగుపెట్టారు.



ఆసియాన్-భారత్, తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు సోమవారం ఆయన అక్కడికి చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంగళవారం జరగనున్న క్వాడ్ దేశాల అధినేతల సమావేశంపై ప్రపంచ దేశాల దృష్టి నెలకొంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, ఆర్థిక సహకారం, వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలు ఈ భేటీలో ప్రధానంగా చర్చకు రానున్నాయి. మంగళవారం జరిగే ఏడో క్వాడ్ లీడర్స్ సమిట్‌లో ప్రధాని మోదీతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి పాల్గొననున్నారు. రెండేళ్లకు పైగా విరామం తర్వాత నాలుగు దేశాల అధినేతలు ఒకే వేదికపై సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల భద్రత, సముద్ర మార్గాల పర్యవేక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వాణిజ్య నౌకల రక్షణపై చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, రక్షణ రంగానికి అవసరమైన ఖనిజాల సరఫరాలో ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంపై నాలుగు దేశాలు దృష్టి పెట్టనున్నాయి.

చైనా పర్యటనకు ముందు ట్రంప్ కీలక భేటీ

మనీలాలో క్వాడ్ సమావేశం ముగిసిన కొద్ది రోజులకే ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వేదిక (ఏపీఈసీ) సదస్సులో పాల్గొనడంతో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మిగతా..2లో

ప్రయాణికులకు గుడ్‌న్యూస్..
ఈ రూట్‌లో స్పెషల్ ట్రైన్స్..



తిరుప్పూర్, ఈరోడ్, సేలం, కాట్పాడి, పెరంబూర్, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛియోకీ, దానాపూర్, హాజీపూర్ స్టేషన్‌లలో ఆగనుంది.

పోదనూర్-బరౌనీ స్పెషల్ ట్రైన్: 06139 నెంబర్ గల పోదనూర్, బరౌనీ మధ్య రాకపోకలు సాగించే ఈ స్పెషల్ ట్రైన్ ఈ నెల 18న బుధవారం ఉదయం 06:15 గంటలకు పోదనూర్ నుంచి బయలుదేరి, శుక్రవారం మధ్యాహ్నం 1:30కు బరౌనీ చేరుకుంటుంది. ఈ ట్రైన్ ఒంగోలు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్.

నిజమైన హిందువుగా వారిని ఆ వల నుంచి బయటకు
తీసుకురావడం నా బాధ్యత

- తన తల్లిదండ్రుల అనుబంధంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్న నేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు.
- విమర్శకుల హృదయాల్లో భయం, కోపం, ద్వేషం అనే వల అల్లుకుపోయిందని, అందుకే వారు ప్రేమను అనుభూతి చెందలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు పెట్టారు.



హైదరాబాద్: బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుల హృదయాల్లో భయం, కోపం, ద్వేషం అనే వల అల్లుకుపోయిందని రాహుల్ గాంధీ తన పోస్టులో పేర్కొన్నారు. ఆ వల వారిని ప్రేమను అనుభూతి చెందకుండా, దాన్ని వ్యక్తం చేయకుండా అడ్డుకుంటోందన్నారు. నిజమైన హిందువుగా వారిని ఆ వల నుంచి బయటకు తీసుకురావడం తన బాధ్యత అని వ్యాఖ్యానించారు. తద్వారా వారు కూడా తమ జీవితాల్లో ప్రేమ, ఆప్యాయతలలోని అందాన్ని, ఆనందాన్ని అనుభవించగలరని పేర్కొన్నారు. తన పోస్టు చివరలో 'సత్యం శివం సుందరం' అని రాశారు. దీనితో పాటు కర్ణాటకలోని హళేబీడులో ఉన్న హొయసలేశ్వర మిగతా..2లో

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర
గంజాయి రవాణా ముఠా గుట్టురట్టు




- అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టుచేశారు.
- ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 10 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్, నవంబర్ 17: ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న ఓ ముఠాను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 10.50 లక్షల విలువైన 21 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వండి
ఛత్తీస్‌గఢ్ సీఎంకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ
- సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎన్ఓసీ మంజూరుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూల స్పందన
- తుపాకులగూడెం వద్ద ఇప్పటికే పూర్తయిన బ్యారేజీ నిర్మాణం
- నిబంధనల ప్రకారం పరిహారం, పునరావాస నిధులు ఇచ్చేందుకు తెలంగాణ సిద్ధం



హైదరాబాద్:ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీకి సంబంధించి వెంటనే నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ చేయాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టు సమగ్ర వివరాలను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి వివరించి, త్వరితగతిన ఎన్ఓసీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం విష్ణుదేవ్ సాయి సానుకూలంగా స్పందిస్తూ, ఎన్ఓసీ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం సమ్మక్క సాగర్ బ్యారేజీలో మిగతా..2లో

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే..
ఆత్మకథలో ఎందుకు రాయలేదు?



- సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు ప్రస్తావన లేదన్న కేటీఆర్
- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే సమాధానం చెప్పాలని డిమాండ్
- ఇది ప్రజల పోరాట ఫలితం.. సోనియా దయాభిక్ష కాదని స్పష్టీకరణ
- ఉద్యమ కాలం నాటి పాదయాత్రను గుర్తు చేసుకుంటూ పోస్ట్

మొదటి పేజి తరువాయి

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ..

ఏపీకి సాయంపై కీలక చర్చ

మురసు తుపానులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల జరిగిన నష్టం గురించి నిర్మలా సీతారామన్‌కు వివరించారు. తుపానుల నష్ట అంచనాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికలను ఇప్పటికే కేంద్రానికి పంపామని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. అధికారిక సమావేశం అనంతరం, సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా నివాసంలో జరిగే ఒక శుభకార్యానికి హాజరుకానున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత రాత్రికి ఆయన అమరావతికి తిరిగి పయనం కానున్నారు.

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత..

ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా

నలుగురు విద్యార్థులను గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందజేశామన్నారు. మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే అవసరమైన వైద్య సేవలు, లక్షణాలను బట్టి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, పరిస్థితి అదుపులోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలని.. విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అక్వాన్ ఎఫెక్ట్.. నెల్లూరులో

200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం

మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ముంచుకొస్తున్న తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరించారు. తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లా తీరంలో సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా మారింది. గంటగంటకూ అలల ఉద్ధృతి పెరుగుతోంది. పలుచోట్ల సముద్రపు నీరు 50 మీటర్ల నుంచి 200 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకువచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు సముద్రంలోకి చేపలవేటను తక్షణమే నిలిపివేశారు. జువ్వలదిన్నె హార్బర్‌లో 80కి పైగా మరబోట్లను సురక్షితంగా లంగరు వేశారు. తీర ప్రాంతంలో కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం పటిష్ఠ రక్షణ చర్యలు చేపట్టింది. మరోవైపు ఈ తుపాను వర్షాలతో సోమశిల, కండలేరు జలాశయాలు నిండితే తాగు, సాగునీటి కష్టాలు తీరుతాయని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే..

ఆత్మకథలో ఎందుకు రాయలేదు?

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకుని సూటి ప్రశ్న సంధించారు. సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉంటే, ఆమె రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని నిలదీశారు. 'తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే' అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, అది తెలంగాణ ప్రజల పోరాట ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు తాను చేపట్టిన పాదయాత్రకు 15 ఏళ్లు పూర్తయినట్లు తెలిపారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు ఆరు రోజుల పాటు సాగిన ఆ పాదయాత్ర తనకు ఓ గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ చరిత్రను ప్రస్తావిస్తూ, సోనియా గాంధీపై, కాంగ్రెస్‌పై ఆయన ఈ విమర్శలు చేసినట్లు స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు..

అభయహస్తం కాస్తా శూన్యహస్తమైంది

మల్లికార్జున ఖర్గే సమక్షంలో మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలతో సమానంగా భావించి ప్రతి హామీని అమలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారని హరీశ్‌రావు అన్నారు. మూడేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేరలేదని ఆరోపించారు. ఓట్లేసిన ప్రజలనే కాకుండా ప్రమాణం చేసిన పవిత్ర గ్రంథాలను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో రేవంత్ రెడ్డి, ఖర్గే, శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే 'ఆరు గ్యారెంటీ'లకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పటివరకు 38 క్యాబినెట్ భేటీలు నిర్వహించినా ఎందుకు ఆ పని చేయలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. హామీలను ఎగ్గొట్టి ప్రజలను వంచించడమే కాంగ్రెస్ ఏకైక విజయమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర

గంజాయి రవాణా ముఠా గుట్టురట్టు

పోలీసులు కథనం ప్రకారం.. అంతర్రాష్ట్ర గంజాయి రవాణా, విక్రయాలపై.. హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు గంజాయిని తరలిస్తూ దందా కొనసాగిస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు చేశారు. బాలాపూర్ పోలీసులు, చార్మినార్ టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి.. గంజాయి రవాణా చేస్తున్న ముఠాపై దాడి చేశారు. ఈ ఆకస్మిక దాడిలో అంతరాష్ట్ర గంజాయి రవాణాదారుడు మహమ్మద్‌ను అరెస్ట్ చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి రూ. 10.50 లక్షల విలువైన 21 కేజీల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని బెర్హంపూర్ నుంచి హైదరాబాద్‌కు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. కాగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు వెల్లడించారు.

నిజమైన హిందువుగా వారిని ఆ వల నుంచి

బయటకు తీసుకురావడం నా బాధ్యత




ఆలయంలోని శివపార్వతుల శిల్పం ఫొటోను పంచుకున్నారు. ఆ శిల్పంలో శివుడు, పార్వతీదేవి నందిపై ఆసీనులై ఉన్నారు. రాహుల్ గాంధీ ఇటీవల తన తల్లి సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైంది. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ తల్లిదండ్రులైన సోనియా గాంధీ, రాజీవ్ గాంధీల మధ్య ఉన్న ప్రేమానుబంధం గురించి మాట్లాడారు. తమ కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలను బహిరంగంగా వ్యక్తం చేసే స్వేచ్ఛాయుత వాతావరణం ఉండేదని వివరించారు. మధ్యాహ్నం, రాత్రి భోజన సమయాల్లో తన తండ్రి కూర్చుని ఉండగా, తన తల్లి ఆయన ఒడిలో కూర్చునేవారని రాహుల్ తెలిపారు. చిన్నతనంలో తనకు ఇదంతా సాధారణంగానే అనిపించేదని, అయితే పెద్దయ్యాక స్నేహితుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఇతర కుటుంబాల్లో తల్లిదండ్రులు ఈ విధంగా బహిరంగంగా ప్రేమను వ్యక్తం చేయరని అర్థమైందని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వెలుగులోకి రావడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. తాజాగా రాహుల్ చేసిన పోస్టు ఈ వివాదానికి మరింత ప్రాధాన్యత తీసుకొచ్చింది.

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వండి: ఛత్తీస్‌గఢ్ సీఎంకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతించాలని, మిగిలిన క్లియరెన్సుల విషయంలోనూ సహకరించాలని కోరారు. కరవు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను వినియోగించుకోవడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. గతంలో ఈ ప్రాజెక్టును కాంతనపల్లి వద్ద ప్రతిపాదించగా, అక్కడ 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే పరిస్థితి ఉండేది. దీనివల్ల 17 ఆదివాసీ గ్రామాలు మునిగిపోవడంతో పాటు భద్రత, మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఏర్పడింది. దాంతో ముంపు తీవ్రతను కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ప్రాజెక్టు ప్రభావంపై అధ్యయనం జరిపేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ సర్కార్ రూ. 9.883 కోట్లను ఏప్రిల్‌లోనే చెల్లించింది.



అనంతరం క్షేత్రస్థాయి అధ్యయనం పూర్తి చేసిన ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అందజేసింది. తుపాకులగూడెం వద్ద బ్యారేజీ నిర్మించడం వల్ల ఛత్తీస్‌గఢ్ పరిధిలో కేవలం 33 ఎకరాల భూమి మాత్రమే ముంపునకు గురవుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది. అత్యంత భారీ వరదలు వచ్చిన సందర్భంలో కూడా ఈ ముంపు ప్రాంతం 100 ఎకరాలకు మించదని తేలింది. తుపాకులగూడెం వద్ద ఇప్పటికే సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద ఈ బ్యారేజీ నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలుగా ఉంది. ఛత్తీస్‌గఢ్ భూభాగంలో అవసరమైన భూసేకరణ, పరిహారం, పునరావాస చర్యలకు సంబంధించి నిబంధనల ప్రకారం నిధులు చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తయినందున ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్ఓసీ జారీతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బ్లో అవుట్ ఘటన.. తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలన్న డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి

అమరావతి, నవంబర్ 17: కోనసీమ జిల్లాలో బ్లో అవుట్ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరుస బ్లో అవుట్ ఘటనల నేపథ్యంలో భద్రతా చర్యలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. తీవ్రత, పరిసర గ్రామాల ప్రజల భద్రత తదితర అంశాలపై డిప్యూటీ సీఎం.. జిల్లా కలెక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. (మంగళవారం) తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో పెద్ద శబ్దంతో ఒక్కసారిగా గ్యాస్ వెలువడినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ లీకేజీ ప్రాంతానికి కిలోమీటరు పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలందరినీ నగరంలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు అధికారులు వివరించారు. ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు పవన్‌కు కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే ఓఎన్జీసీ సాంకేతిక బృందం బావి వద్దకు చేరుకుని గ్యాస్ లీకేజీని అరికట్టే ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. మరో ఐదు గంటల్లో పరిస్థితి అదుపులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇటీవల తరచూ గ్యాస్ లీకేజీ ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఓఎన్జీసీ ఛైర్మన్, ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్యాస్ లీకేజీ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు



జారీ చేశారు.

క్వాడ్ భేటీకి మోదీ.. ఇండో-పసిఫిక్ భద్రతపై కీలక చర్చలు

మొదటి పేజి తరువాయి

ఆయన భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో మనీలాలో జరిగే క్వాడ్ సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే క్వాడ్ ఏ ఒక్క దేశానికి వ్యతిరేకంగా ఏర్పడిన కూటమి కాదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకుని ఈ కూటమి పనిచేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయడమే క్వాడ్ లక్ష్యమని వెల్లడించారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన క్వాడ్ ప్రయాణం 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ తర్వాత ప్రారంభమైంది. ఆ సమయంలో బాధిత దేశాలకు ఈ నాలుగు దేశాలు కలిసి సహాయక చర్యలు చేపట్టాయి. 2007లో తొలిసారి అధికారిక స్థాయిలో సమావేశమయ్యాయి. కొంతకాలం మందగించిన ఈ కూటమి.. 2017లో మళ్లీ క్రియాశీలమైంది. 2021లో క్వాడ్ సమావేశాలు దేశాధినేతల స్థాయికి చేరాయి. అదే ఏడాది మార్చి 12న తొలి వర్చువల్ శిఖరాగ్ర సమావేశం జరిగింది. అప్పటి నుంచి సంప్రదాయ భద్రతా అంశాలకే పరిమితం కాకుండా సాంకేతికత, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత, విపత్తుల సమయంలో సహకారం వంటి అంశాలకూ క్వాడ్ తన కార్యాచరణను విస్తరించింది. 2024 సెప్టెంబర్ 21న అమెరికాలోని విల్మింగ్టన్‌లో చివరిసారిగా క్వాడ్ దేశాధినేతల సమావేశం జరిగింది. 2025లో భారత్‌లో జరగాల్సిన తదుపరి సమావేశం నిర్వహణకు నోచుకోలేదు. దీంతో మనీలాలో జరిగే భేటీ నాలుగు దేశాల మధ్య సహకారాన్ని సమీక్షించుకోవడానికి కీలక వేదికగా మారనుంది. 2021లో ఈ స్థాయి సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి క్వాడ్ లీడర్స్ సమిట్‌కు హాజరైన ఏకైక నేత ప్రధాని మోదీ కావడం విశేషం.

క్వాడ్ అజెండాలో నాలుగు ప్రధాన అంశాలు

క్వాడ్ ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి సారిస్తోంది. సముద్ర, అంతర్జాతీయ భద్రత; ఆర్థిక అభివృద్ధి, భద్రత; కీలక, ఆధునిక సాంకేతికతలు; మానవతా సహాయం, విపత్తుల నిర్వహణ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. సముద్ర భద్రతలో భాగంగా ఇండో-పసిఫిక్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్



కార్యక్రమం కీలకంగా ఉంది. దీని ద్వారా సముద్రంలో అనుమానాస్పద కదలికలను గుర్తించడం, నౌకల రాకపోకలను పర్యవేక్షించడం, తీర ప్రాంత దేశాలకు సముద్ర కార్యకలాపాలపై మెరుగైన సమాచారం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే కీలక ఖనిజాల సరఫరా, ఓడరేవుల అభివృద్ధి, వాణిజ్య అనుసంధానంపై కూడా క్వాడ్ దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్, పోర్ట్ ఆఫ్ ది ఫ్యూచర్ పార్ట్‌నర్‌షిప్ వంటి కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్లు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ భద్రత వంటి సాంకేతిక రంగాల్లోనూ సహకారాన్ని పెంచుకోవాలని నాలుగు దేశాలు భావిస్తున్నాయి. ఆరోగ్య భద్రత, క్యాన్సర్ నివారణ, విపత్తుల సమయంలో సహాయక చర్యల కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి.

భారత్-ఫిలిప్పీన్స్ సంబంధాలపైనా చర్చలు

మోదీ పర్యటన కేవలం క్వాడ్ సమావేశానికే పరిమితం కాదు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌తోనూ ఆయన చర్చలు జరపనున్నారు. ఈ ఏడాది ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలు ఫిలిప్పీన్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఉంది. రక్షణ రంగ సహకారం, సముద్ర భద్రత, వాణిజ్యం, రవాణా అనుసంధానం వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించే అవకాశం ఉంది. దక్షిణ చైనా సముద్రంలో చైనా-ఫిలిప్పీన్స్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ సమావేశం జరగడం గమనార్హం. 2025 ఆగస్టులో మార్కోస్ భారత్‌లో పర్యటించిన సమయంలో ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాయి. అప్పటి నుంచి రక్షణ రంగంలో సహకారం మరింత పెరిగింది. 2022లో భారత్‌తో కుదుర్చుకున్న 375 మిలియన్ డాలర్ల ఒప్పందం ప్రకారం ఫిలిప్పీన్స్ బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేసింది. ఈ క్షిపణులను కొనుగోలు చేసిన తొలి విదేశీ దేశం ఫిలిప్పీన్సే. 2024 ఏప్రిల్‌లో తొలి విడత క్షిపణులు ఆ దేశానికి చేరుకున్నాయి. భారత్ రక్షణ ఎగుమతులను పెంచుకునే ప్రయత్నంలో ఇది కీలక పరిణామంగా నిలిచింది. మరోవైపు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలతోనూ ఫిలిప్పీన్స్ సముద్ర భద్రత విషయంలో కలిసి పనిచేస్తోంది. ఈ దేశాలతో నిర్వహిస్తున్న ఉమ్మడి సముద్ర కార్యకలాపాలను అనధికారికంగా 'స్నూడ్' అని పిలుస్తున్నారు. ఫిలిప్పీన్స్ క్వాడ్‌లో సభ్య దేశం కాకపోయినా.. ఈ నాలుగు దేశాలతోనూ పెరుగుతున్న సంబంధాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దాని ప్రాధాన్యతను పెంచుతున్నాయి.

'ఆసియాన్.. భారత్ యాక్ట్ ఈస్ట్ విధానానికి గుండెకాయ'

భారత్‌కు ఆసియాన్ దేశాలతో సంబంధాలు ఎంతో ముఖ్యమని ప్రధాని మోదీ తన పర్యటనకు ముందు పేర్కొన్నారు. భారత్ అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానంలో ఆసియాన్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అలాగే ప్రాంతీయ భద్రత, అభివృద్ధి కోసం భారత్ ముందుకు తీసుకొస్తున్న 'మహాసాగర్' దార్శనికతలోనూ ఆసియాన్‌కు ప్రాధాన్యత ఉందన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక సంబంధాలు.. ఇప్పుడు వాణిజ్యం, రవాణా, సముద్ర భద్రత, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాల రూపంలో మరింత బలపడుతున్నాయని మోదీ పేర్కొన్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ సవాళ్లపై చర్చించేందుకు తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం కూడా కీలక వేదిక అని తెలిపారు. సోమవారం ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ ఏర్పాటు చేసిన విందుకు మోదీ సంప్రదాయ ఫిలిప్పీన్స్ పురుషుల దుస్తులైన 'బరోంగ్ తగాలోంగ్' ధరించి హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. మంగళవారం జరిగిన క్వాడ్ నేతల సమావేశం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీని ప్రశంసించారు. మోదీ పక్కనే నిలబడి మాట్లాడుతూ.. "మోదీ గట్టి మనిషి" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు సమావేశంలో ప్రత్యేకంగా నిలిచాయి. మొత్తంగా చూస్తే.. మనీలాలో జరిగే ఈ సమావేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఆర్థిక సహకారంపై క్వాడ్ దేశాల తదుపరి కార్యాచరణకు దిశానిర్దేశం చేయనున్నాయి. అదే సమయంలో ఆసియాన్ దేశాలతో భారత్ తన సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పర్యటన వేదికగా మారనుంది.

ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఈ రూట్‌లో స్పెషల్ ట్రైన్స్..

మొదటి పేజి తరువాయి

తిరుప్పూర్, ఈరోడ్, సేలం, కాట్పాడి, పెరంబూర్, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛియోకీ, దానాపూర్, హాజీపూర్ స్టేషన్‌లలో ఆగనుంది. బెంగళూరు - దానాపూర్ స్పెషల్: 06530 నెంబర్ గల ఈ ప్రత్యేక రైలు ఈ నెల 20న శుక్రవారం రాత్రి 11:35 గంటలకు కావీఐ బెంగళూరు స్టేషన్ నుంచి బయలుదేరి, సోమవారం తెల్లవారుజామున 04:00 గంటలకు దానాపూర్ చేరుకుంటుంది. యలహంక, హిందూపూర్, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, రాయచూర్, కృష్ణా, వికారాబాద్, సికింద్రాబాద్, కాజీపేట, బల్హార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, పిపారియా, నర్సింగ్‌పూర్, కట్ని, సత్నా, మాణిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛియోకీ, మీర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సర్, ఆరా స్టేషన్లలో ఆగనుంది. న్యూఢిల్లీ- బెంగళూరు స్పెషల్ ట్రైన్: 04006 నెంబర్ గల ఈ ప్రత్యేక ట్రైన్ ఈ నెల 18న బుధవారం మధ్యాహ్నం 13:20 గంటలకు న్యూఢిల్లీలో బయలుదేరి, శుక్రవారం ఉదయం 09:50 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. అలాగే 04005 నెంబర్ గల మరో ట్రైన్ 24న మధ్యాహ్నం 15:45 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు న్యూఢిల్లీ చేరుకుంటుంది. ఈ ట్రైన్ గుంతకల్లు, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం. మథుర, ఆగ్రా, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సీ, మన్మాడ్, షోలాపూర్, రాయచూర్, యలహంక స్టేషన్‌లలో ఆగుతుంది. ఈ ట్రైన్‌లో 2ాూజ, 3ాూజ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. అయితే పైన



పేర్కొన్న నాలుగు ప్రత్యేక రైళ్లు కేవలం ఒక్కో సర్వీసు మాత్రమే అందుబాటులో ఉంటాయని.. టికెట్స్ త్వరగా అయిపోయే అవకాశం ఉంది కాబట్టి ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

పక్షుల కోసమే జొన్నపంట వేసిన యువరైతు- మూగజీవాల పాలిట మనసున్న మారాజు

పక్షి ప్రేమికుడు శేఖర్ జముంకర్ పక్షుల ఆకలి తీర్చాలని నిర్ణయించుకున్నారు. తన సొంత పొలంలో అర ఎకరంలో జొన్నపంటతో సహజ ఆవాసాన్ని సృష్టించి వాటి ఆకలిని తీరుస్తున్నారు. ఆకలితో అలమటించే మనిషి తన బాధను మాటల్లో చెప్పగలడు. కానీ, నోరులేని ఆ మూగజీవాలు తమ ఆకలి బాధలను ఎలా చెపుతాయి? ముఖ్యంగా పెరుగుతున్న కాంక్రీట్ జంగల్స్ మధ్య గుక్కెడు నీటి కోసం, పిడికెడు గింజల కోసం పక్షులు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. లాభాల వేటలో పడి ప్రకృతిని సైతం మర్చిపోతున్న ఈ ఆధునిక కాలంలో, ఆ బుల్లి రెక్కల జీవుల ఆకలి తీర్చడమే తన జీవిత పరమావధిగా మార్చుకున్నారు ఓ యువ రైతు. తోటి జీవుల పట్ల ప్రేమ ఉంటే చిన్న ప్రయత్నం కూడా ఎంతటి అద్భుతాన్ని సృష్టిస్తుందో నిరూపిస్తూ, తన పొలాన్నే పక్షుల పాలిట అక్షయ పాత్రగా మార్చిన ఆ మనసున్న మారాజు కథ ఇది.

అర ఎకరంలో పక్షుల కోసం

మహారాష్ట్ర వార్ధా జిల్లాలోని హింగన్‌ఘాట్‌కు చెందిన యువ రైతు, పక్షి ప్రేమికుడు శేఖర్ జముంకర్ ఈ అద్భుతానికి శ్రీకారం చుట్టారు. తన సొంత పొలంలోని అర ఎకరం విస్తీర్ణంలో కేవలం పక్షుల కోసమే ఆయన జొన్న పంటను పండించారు. వ్యాపార లాభాల కోసం కాకుండా, పూర్తిగా ఆ మూగజీవాల ఆకలి తీర్చడానికి ఆ పంటను వదిలేశారు. ప్రస్తుతం జొన్నకంకులు ధాన్యంతో నిండి, ఆ పొలమంతా పక్షుల కిలకిలరాగాలతో నిండిపోయింది. చిలుకలతో సహా అనేక రకాల పక్షులు గుంపులుగా వచ్చి కంకుల్లోని గింజలను కడుపునిండా తింటూ కనువిందు చేస్తున్నాయి. జొన్న కంకుల్లోని



పుష్టిగా, బాగా పెరిగిన గింజలు ఈ రెక్కల అతిథులకు ఒక ప్రత్యేకమైన విందు భోజనంలా ఉపయోగపడుతున్నాయి. ఇది "మూగ జీవుల పట్ల కేవలం మాటలతోనే కాకుండా, చేతలతో ప్రేమను చూపాలి" అనే గొప్ప సందేశాన్ని తెలియజేస్తుంది.

స్ఫూర్తిదాయక ప్రయాణం

పక్షి శాస్త్రవేత్త ప్రవీణ్ కడు మార్గదర్శకత్వంలో 'నిసర్గసాథీ' (ప్రకృతి మిత్రుడు) అనే బృందంలో సభ్యుడిగా ఉన్న శేఖర్ జముంకర్ పక్షులకు ఆహారం అందించడంలో సహజ మార్గాన్నే అనుసరించకుండా, వాటికి ఒక స్థిరమైన ఆహార వనరుల్ని సృష్టించారు. ప్రఖ్యాత పక్షి శాస్త్రవేత్త డా.సలీం ఆలీని స్ఫూర్తిగా తీసుకుని, ఆయన అడుగుజాడల్లో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్తున్నారు. ప్రముఖ వన్యప్రాణి ఫోటోగ్రాఫర్ ఎం.ఎస్.ఆర్. షాద్ సైతం ఈ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, జొన్న గింజలను తింటున్న పక్షుల చిత్రాలను తన కెమెరాలో బంధించారు. భవిష్యత్‌లో ఈ ప్రణాళికను జొన్న

అనంత సూర్య తెలుగువార



అధికారంలో ఉన్నాం.. అయినా మాకే తప్పని

పోలీస్ ఫరేషాన్ !

సాధారణంగా పోలీసులు అధికార పక్షానికి సహకరించి ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణలు వస్తూ ఉంటాయి. అయితే అందుకు విరుద్ధంగా నగరంలోని 2వ నగర పోలీస్ అధికారి టీడీపీ నాయకులపై కేసులు నమోదు చేసి, ఇరువర్గాలపై కేసులు నమోదైనా.. తమ వర్గం వారినే అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించడంపై టీడీపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి.

- కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం ఆ అధికారి ఏకపక్షంగా వైసీపీకి బాసట
- 39 డివిజన్ అభ్యర్థిపై ఏకంగా 307 సెక్షన్ నమోదు
- టీడీపీ శ్రేణుల ఆగ్రహం


అనంతపురం బ్యూరో, నవంబర్ 17 అనంతసూర్య :

నగరంలో కార్పొరేషన్ ఎన్నికల సమయంలో వైసీపీకి మద్దతు ఇచ్చి.. 39వ డివిజన్ అభ్యర్థి జయప్పపై ఏకంగా 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని ఎమ్మె ల్యే వర్గీయులు ఆ పోలీస్ అధికారిపై అసహనం వ్యక్తం చేసి నట్లు సమాచారం. అదీగాక ఇరువర్గాలపై కేసులు నమోదైనా.. ఉద్దేశపూర్వకంగా జయప్పను అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించడం నగర టీడీపీలో సంచల నంగా మారింది. 39 డివిజన్‌లో వైసీపీ శ్రేణులను ప్రోత్స హిస్తూ తమవర్గం వారు ఓటు వేయకుండా అడ్డుకొని, వైసీపీ గెలుపులో ఆ పోలీస్ అధికారి కీలక పాత్ర పోషించా డని టీడీపీ నాయకులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఎన్నికల తర్వాత కూడా వైసీపీ నాయ కులతో రాజీ కావాలని ఆ పోలీస్ అధికారి తమపై ఒత్తిడి తెస్తున్నట్లు టీడీపీ వారు వాపోతున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యేను వివరణ కోరగా.. తానేమి వ్యాఖ్యానించనని, ఉన్నత అధికారులతో ఈ విషయమై చర్చిస్తానని తెలిపారు.

నాటు బాంబు పేలి ఆవు మృతి

రైతుకు సుమారు రూ.85 వేల నష్టంలి పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు


గుడిపాల,నవంబర్ 17(అనంత సూర్య):అడవి పందులను వేటాడేందుకు గుర్తుతెలియని వ్యక్తులు అమర్చిన నాటు బాంబును ఆవు మింగడంతో అది పేలి మృతి చెందిన ఘటన గుడిపాల మండలంలోని బుచ్చన్నకండిగ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన టి. బాబు నాయుడు తనకున్న నాలుగు పశువులను ప్రతిరోజూ మేత కోసం పొలం సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్తుంటాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో పశువులు మేత మేస్తుండగా, అడవి పందుల వేట కోసం అమర్చిన నాటు బాంబును ఒక ఆవు ప్రమాదవశాత్తు మింగింది. దీంతో బాంబు పేలి ఆవు తల, దవడ భాగాలు తీవ్రంగా



దెబ్బతిని అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.85 వేలు ఉ ంటుందని రైతు బాబు నాయుడు తెలిపారు. ఈ ఘటనతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.నాటు బాంబుల వినియోగం వల్ల అడవి జంతువులతో పాటు వే- ఎతకు వెళ్లే పశువుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై బాధిత రైతు గుడిపాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

జగన్‌ను కలిసిన గుడిపాల ప్రజాప్రతినిధులు

గుడిపాల,నవంబర్ 17(అనంత సూర్య):వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గుడిపాల మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశా- రు.ఈ కార్యక్రమంలో పానాటూరు ఎంపీటీసీ రాజేశ్వరి, కొత్తపల్లి ఎంపీటీసీ రాజు, నంగమంగళం ఎంపీటీసీ అమల, చిత్తపార ఎంపీటీసీ భువనేశ్వరి, పాపసముద్రం ఎంపీటీసీ హేమలత, వసంతాపురం మాజీ సర్పంచ్



రజనీకాంత్, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, నాయకులు కొత్తపల్లి సంపత్, రాహుల్,సాయి తదితరులు పాల్గొన్నారు.చిత్తూరు నియోజకవర్గ



వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎం.సి. విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది.

జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ గారి ఆదేశాల మేరకు చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రాత్రిపూట రక్త నమునా సేకరణ


యాడికి అనంత సూర్య ప్రతినిధి నవంబర్(17) జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ గారి ఆదేశాల మేరకు చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య మేడం గారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు చుక్కలూరు గ్రామంలో ఫైలేరియా బోదకాలు సోమవారం రాత్రిపూట రక్త పూతల నమూనా రాండముగా గ్రామంలో ఆరు టీములుగా విభజించి ఒక్కొక్క



టీముకు 50 రక్త నమూనాలు సేకరించవలెనని తెలియజేయడం జరిగినది గ్రామంలో ఈ రక్త నమూనాల సేకరించడం వలన ఫైలేరియా ఉన్నచో కనుగొన వచ్చునని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది 304 మందికి రక్త నమునాలు సేకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు చుక్కలూరు మేల్ సూపర్వైజర్ ఎంపి నారాయణ ఏఎన్ఎంలు ఎం పి హెచ్ ఎ హెచ్ఎ మెయిల్ నారాయణస్వామి కిరణ్ కుమార్ నబిరసూల్ సుధాకర్ షేక్షావల్లి సంజీవ కృష్ణ ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు

రజకులకు మూడు కార్పొరేటర్ స్థానాలు అభినందనీయం

చిత్తూరు,నవంబర్ 17 (అనంత సూర్య):చిత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో రజక సామాజిక వర్గానికి మూడు కార్పొరేటర్ స్థానాలు కేటాయించడం అభినందనీయమని టీడీపీ సీనియర్ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి. షణ్ముగం అన్నారు. బీసీ సామాజిక వర్గాలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.గత 40 సంవత్సరాలుగా టీడీపీకి తాను అందిస్తున్న సేవలను గుర్తించి, చిత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో రజక సామాజిక వర్గానికి మూడు కార్పొరేటర్ స్థానాలు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆ స్థానాల్లో రజక సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు విజయం సాధించడం తమ వర్గానికి రాజకీయంగా లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో మంగళవారం షణ్ముగం తన కుటుంబ సభ్యులతో కలిసి చిత్తూరులోని ఎమ్మెల్యే గురజాల జగన్ఎ- హెమోహన్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రజక సామాజిక వర్గానికి మూడు కార్పొరేటర్ స్థానాలు కల్పించడంలో సహకరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే సందర్భంగా నగరపాలక సంస్థ 52వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన తన కుమారుడు పి.ఎస్. చందుకు డిప్యూటీ మేయర్



పదవి కల్పించాలని ఎమ్మెల్యేను షణ్ముగం కోరినట్లు సమాచారం. రజక సామాజిక వర్గానికి మరింత రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా ఈ పదవి తమ వర్గానికి దక్కితే సముచిత గుర్తింపు లభిస్తుందని ఆయన అభిప్రాయపడినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో షణ్ముగం సతీమణి, కుమారుడు, 52వ డివిజన్ కార్పొరేటర్ పి.ఎస్. చందు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

చిత్తూరు,నవంబర్ 17 (అనంత సూర్య):చిత్తూరు జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు అవ- సరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు నాయుడు, నగరి ఆర్డీవో అనుపమ, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణను క్లస్టర్ స్థాయిలో నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

నామినేషన్ కేంద్రాల్లో పటిష్ట భద్రతలి

అన్ని నామినేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు కల్పించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను అదే రోజు సాయంత్రం 5 గంటల్లోపు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ప్రతిరోజూ నామినేషన్ల స్వీకరణ ముగిసిన అనంతరం పత్రాలను ట్రంక్ బాక్సుల్లో భద్రపరచాలన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, సబ్‌ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా పరిస్థితులను అంచనా వేసి, అవసరాన్ని బట్టి నామినేషన్ కేంద్రంలోనే లేదా తగిన పోలీసు బందోబస్తు మధ్య మండల కేంద్రానికి తరలించి భద్రపరచాలని సూచించారు.

ఆన్‌లైన్ అప్‌లోడింగ్ అదే రోజు పూర్తి చేయాలి

నామినేషన్ల స్వీకరణ సజావుగా సాగేందుకు రిటర్నింగ్ అధికారులకు సహాయకంగా తగినంత సిబ్బందిని నియమించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను అదే రోజు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, చివరి రోజు వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగించాలని స్పష్టం చేశారు.

నామినేషన్ల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలి

నామినేషన్ల పరిశీలనను ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని, అక్రమ ఉపసంహరణలకు అవకాశం లేకుండా రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు తిరస్కరించిన నామినేషన్లపై వచ్చే అప్పీళ్లను పరిష్కరించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు అప్పీలేట్ అథారిటీలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పరిశీలన రోజు నుంచే రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అప్పీళ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

లిప్రతి మండలానికి రూ.3 లక్షల నిధులు

నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు, భోజనం, అల్పాహారం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల కోసం జిల్లా పంచాయతీ అధికారి ఇప్పటికే ప్రతి మండలానికి రెండు విడతల్లో కలిపి రూ. 3 లక్షల చొప్పున నిధులు విడుదల చేసినట్లు సమావేశంలో వెల్లడించారు.ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

భారీ ర్యాలీతో వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా షేక్ అర్షియ నామినేషన్ ..

పోరుమామిళ్ల నవంబర్ 17 :(నమస్తే సీమాంధ్ర దినపత్రిక ప్రతినిధి) కడప జిల్లా మేజర్ పంచాయతీ అభ్యర్థిగా షేక్ అర్షియా పోరుమామిళ్ల పట్టణ ప్రజలు ఔరా అనుకునే విధంగా భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. ఆకాశం ఈనిందా భూమి





కనిందా అన్న చందంగా వైసిపి సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. బద్వేల్ వైసిపి పార్టీ ఇంచార్జ్ డిసి గోవిందరెడ్డి ముందుండి ఈ ర్యాలీని విజయవంతం చేశారు. వైయస్సార్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలిస్తే పోరుమామిళ్ల పట్టణాన్ని బద్వేలు మున్సిపాలిటీ తో సమానంగా అన్ని హంగులతో పోరుమామిళ్ల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తాము అని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు. కావున పోర- ుమామిళ్ల పట్టణ ప్రజలందరూ తమ ఓట్లను షేక్ అర్షియా ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి గోవిందరెడ్డి ఆదిత్య రెడ్డి నాగార్జున రెడ్డి కరెంటు రమణారెడ్డి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సి భాష రాళ్లపల్లి నరసింహులు రాజీవ్ భాషా సద్దాం హుస్సేన్ దాదా హయత్ మొదలగువారు ఈ ర్యాలీలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం
రాష్ట్రంలో పదివేల ఎకరాల్లో ఔషధ మొక్కల సాగుకు కృషి



పాడేరు, నవంబర్ 17 అనంత సూర్య : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా కృషి సాగిస్తున్నట్లు ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో) ఆవుల చంద్రశేఖర్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 10 వేల ఎకరాల్లో ఔషధ మొక్కల సాగుకు కృషి సాగిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం పార్వతీపురం, పోలవరం జిల్లాలు ఒక విభాగంగా, అనంతపురము, శ్రీసత్యసాయి, కర్నూలు జిల్లాలను మరో క్లస్టర్ గా విభజించాచామన్నారు. ఔషధ మొక్కల సాగుకు భూముల ఎంపిక, నీటిలభ్యత తదితర అంశాలను పరిశీలించేందుకు మూడు రోజులపాటు ఆయా జిల్లాల్లో సీఈవో పర్యటిస్తున్నారు. మంగళవారం పాడేరులో ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షాసమావేశంలో సిఈవోతో పాటు ఉప కలెక్టర్ కె. సాహిత్, వివిధ శాఖల అధికారులు
తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఔషధ మొక్కల పెంపుకోసం అనువైన భూములను గుర్తించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిశాంతి సంబంధిత అధికారులకు ఢిల్లీ నుంచి ఫోన్ ద్వారా సూచించారు. కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో సిద్ధం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని పివో ఆదిత్య వర్మ, ఉప కలెక్టర్ కె. సాహిత్ కోరారు. ఎకరాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏపీఎంఏపి బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేసుకుని రాష్ట్రంలో ఔషధ మొక్కల సాగు విస్తీర్ణం పెంచడానికి కృషి సాగిస్తున్నామన్నారు. ప్రధానంగా మునగ, చింత, సింధూర, తెల్లమచ్చి, కరివేపాకు, లెమన్ గడ్డి, నేల వేప, నేల ఉసిరి, నల్ల మిరియాలు అడవి పసుపు, అలోవెరా, వంటి మొక్కల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాయింట్ సెక్రెటరీ రోణంకి గోపాలకృష్ణల ఆదేశాల మేరకు, విస్తృత పర్యటన, లోతైన అధ్యయనం చేస్తున్నామన్నారు. మొక్కల సాగుతో పాటు మార్కెటింగ్, విలువ ఆధారిత సేవలను సమన్వయం చేస్తున్నామన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంటలను సాగు చేయటంతో పాటు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి సాగిస్తున్నామన్నారు. సుస్థిర అభివృద్ధి, ఆదాయం పెంపు, జీవనోపాధి కల్పన దిశగా ప్రణాళికలను రూపొందించామన్నారు.
అలాగే విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వాలు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయని ఆవుల చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ్ వాటిక కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. వంటిల్లు మొదలు అంగన్వాడీ కేంద్రాలు, విద్యాలయాల ప్రాంగణాల్లో ఔషధ మొక్కల వినియోగంతో మరింత మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. ఔషధ మొక్కలు, సుగంధద్రవ్యాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యాలయాల ప్రాంగణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇళ్లవద్ద సేంద్రియపద్ధతిలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచే ఒక చిన్నతోట ఎంతో మార్పును తీసుకొస్తున్నదన్నారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంగణంలో పోషకాహార, ఔషధ మొక్కల పెంపకానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, సమగ్ర వికాసానికి ప్రభుత్వం తోడ్పడుతోందని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రశంసించారు. విద్యాలయాలు, అంగన్వాడీల ప్రాంగణాల్లో పోషణ్ వాటిక ద్వారా తాజా పోషకాహారం, స్థానికంగా పండించిన తాజా, రసాయన రహిత (ఆర్గానిక్) కూరగాయలు, పండ్లు అందుబాటులో వుండేలా కృషి చేయాలన్నారు. మహిళలు, పిల్లల్లో విటమిన్లు, ఖనిజ లవణాల లోపాన్ని తగ్గించడానికి ఇది సహాయపడుతుందన్నారు.
సేంద్రియ పద్ధతులతో, ప్రకృతి సిద్ధమైన ఎరువులతో, తక్కువ ఖర్చుతో కూడిన తోటపనిని ప్రోత్సహిస్తాయన్నారు. తాజా ఆహారం కోసం బయటి మార్కెట్‌పై ఆధారపడకుండా, స్థానిక సమాజాలను స్వయంసమృద్ధిగా మారుస్తాయన్నారు. ఔషధ మొక్కలు పెరిగి పోషణతో పాటు, ఆరోగ్యాన్ని పెంపొందించేలా, మూలికలైన తులసి, అలోవెరా, వంటివాటిని పెంచుతారన్నారు. ఈ చొరవ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార భద్రతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సిఈవో ఆవుల చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ మేనేజర్ కుమారస్వామి, ఉద్యానవన శాఖ శ్రీధర్, వ్యవసాయ శాఖ నందు, ఏపీసీఎన్ ఎఫ్ భాస్కర్, అటవీశాఖ రేంజ్ అధికారి దేవి రాజేశ్వరి, డిఆర్డిఏ జయకృష్ణ, హుకుంపేట తహసిల్దార్ ముజీబ, పాడేరు తాసిల్దార్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎంఎంఎస్ పరీక్ష వాయిదా..
డిసెంబర్ 13న నిర్వహణ

కొత్తచేరువు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష వాయిదా పడింది. స్థానిక ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 29న జరగాల్సిన ఈ పరీక్షను డిసెంబర్ 13వ తేదీకి మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డాక్టర్ కె.వి. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్..
భక్తిశ్రద్ధలతో సాగిన మండల పూజ



అనంత సూర్య న్యూస్: 17: అనంతపురం పాత ఊరు చెరువు కట్టపై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రారంభమైన మండల పూజా మహోత్సవాల్లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి శ్రీ సాయి అయ్యప్ప సేవా సమాజం నిర్వాహకులు మరియు అర్చకులు ఘన స్వాగతం పలికారు. కేరళ సంప్రదాయ రీత్యా గత 50 సంవత్సరాలుగా ఈ ఆలయంలో మండల పూజా మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప భక్తుల శ-రణుఘోష, స్వామి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఇవాల్టి నుండి దీక్ష స్వీకరించిన అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిరంతర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మండల పూజా మహోత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి అయ్యప్ప సేవా సమాజం సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప మాలధారులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంచి స్పర్శచెడు స్పర్శపై అవగాహన అవసరం





చిత్తూరు,నవంబర్ 17 (అనంత సూర్య):విద్యార్థులు మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) మధ్య తేడాను తెలుసుకుని, తమ శరీర రక్షణపై అవగాహన కలిగి ఉండాలని చిత్తూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. రవి సూచించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బృందావనం పాఠశాలలో 'సురక్షిత బాల్యం – – బాలల రక్షణ ఉద్యమం' (సురక్షిత్ బచ్పన్ అభియాన్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు.మంచి స్పర్శ అనేది ప్రేమ, ఆప్యాయత, భద్రతను కలిగించేదని, చెడు స్పర్శ అనేది పిల్లలకు అసౌకర్యం, భయం లేదా ఇబ్బంది కలిగించేదని వివరించారు. పిల్లల అనుమతి లేకుండా శరీరంలోని వ్యక్తిగత భాగాలను తాకడం, ఇతరులను తాకమని చెప్పడం తప్పని తెలిపారు. ప్రతి ఒక్కరికీ తమ శరీరంపై హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.ఎవరైనా ఇబ్బందికరంగా తాకితే వెంటనే 'వద్దు' అని చెప్పాలని, అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోవాలని సూచించారు. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వంటి నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలన్నారు. ఎవరైనా ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పినా భయపడకుండా పెద్దలకు చెప్పాలని, అలాంటి ఘటనల్లో పిల్లలది ఎప్పుడూ తప్పు కాదని భరోసా కల్పించారు.బాలలపై జరిగే వేధింపుల గురించి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, మాదకద్రవ్యాల నిరోధక చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు భారీ స్పందన

చిత్తూరు,నవంబర్ 17 (అనంత సూర్య):చిత్తూరు జిల్లాలోని కుప్పం, పలమనేరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. ఈ రెండు డివిజన్ల పరిధిలోని తొమ్మిది మండలాల్లో నవంబర్ 15 నుంచి 17వ తేదీ మధ్యాహ్నం 3.35 గంటల వరకు సర్పంచ్ స్థానాలకు 1,020, వార్డు సభ్యుల స్థానాలకు 2,626 నామినేషన్లు దాఖలయ్యాయి.ఈ రెండు డివిజన్ల పరిధిలో మొత్తం 182 గ్రామ పంచాయతీలు, 1,908 వార్డులు ఉన్నాయి. సర్పంచ్ స్థానాలకు మొదటి రోజు 178, రెండో రోజు 611, మూడో రోజు 231 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు సభ్యుల స్థానాలకు మొదటి రోజు 248, రెండో రోజు 1,689, మూడో రోజు 689 నామినేషన్లు నమోదయ్యాయి.

లిమండలాల వారీగా నామినేషన్లుి

కుప్పం రెవెన్యూ డివిజన్ పరిధిలోని గుడుపల్లె మండలంలో సర్పంచ్ స్థానాలకు 117, వార్డు సభ్యులకు 179 నామినేషన్లు దాఖలయ్యాయి. కుప్పం మండలంలో వరుసగా 184, 415; రామకుప్పంలో 159, 386; శాంతిపురంలో 128, 305 నామినేషన్లు నమోదయ్యాయి.పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని బైరెడ్డిపల్లి మండలంలో సర్పంచ్ స్థానాలకు 94, వార్డు సభ్యులకు 356 నామినేషన్లు దాఖలయ్యాయి. గంగవరంలో 86, 236; పలమనేరులో 43, 140; పెద్దపంజాణిలో 131, 282; వి.కోటలో 78, 327 నామినేషన్లు నమోదయ్యాయి.మొత్తంగా మూడు రోజుల వ్యవధిలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు కలిపి 3,646 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడంతో నామినేషన్ల ప్రక్రియ సందడిగా కొనసాగుతోంది.

యాడికి మండలంలో పర్యటించిన తాడిపత్రి డిఎస్పి చంద్రశేఖర్



యాడికి అనంత సూర్య ప్రతినిధి నవంబర్ (17) యాడికి మండలంలోని గ్రామపంచాయతీ ప్రజలకు హెచ్చరిక చేశారు మంగళవారం యాడికి మండల కేంద్రం రాయలచెరువు చందన లక్షంపల్లి తుట్రాలపల్లి నగరూరు చిక్కేపల్లి నిట్టూరు గ్రామపంచాయతీలలో తాడిపత్రి డిఎస్పి. యాడికి సిఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బందితో కలిసి మండలానికి సంబంధించిన గ్రామ పంచాయితీలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిఎస్పి చంద్రశేఖర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సమయపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని వ్యక్తిగత విభేదాలు రాజకీయ వైరుధ్యాలతో గొడవలు ఘర్షణలకు దిగవద్దని సూచించారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని హెచ్చరిక చేశారు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం యాడికి పోలీస్ స్టేషన్ వెళ్లి పలు రికార్డులను పరిశీలన చేశారు.

ప్రజల ధనం అంటే అంత చులకనా బాబు ?

అనంతపురం, నవంబర్ 17 అనంత సూర్య : ప్రజల ధనం అంటే అంత చులకనా.. చంద్రబాబు అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల విభాగం రాష్ట్ర కార్యదర్శి కట్టుబడి తానీషా మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ప్రతి సంవంత్సరం నవంబర్ 16న రాష్ట్రవ్యాప్తంగా రామోజీరావు పుట్టినరోజును ఘనంగా జరపాలని అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశిస్తూ జీవో జారీ చేసిన చంద్రబాబు.. ప్రభుత్వం ఆయా శాఖలకు కేటాయించిన నిధులను రామోజీ పుట్టిన రోజు సంబరాలకు వాడుకోవాలని జీవోలో ఆదేశించడం ఎంత వరకు సమంజసమన్నారు. రామోజీ పుట్టిన రోజు సంబరాలు ప్రతి ఏడాది చేయాలని జీవోలో స్పష్టం చేసిన పచ్చ ప్రభుత్వం.. 2024 ఎన్నికల ముందు



జగనమోహనరెడ్డి ప్రభుత్వంపై ఈనాడు రాసిన విషపు రాతలకు బహుమతిగా ఇంత ఘనంగా రామోజీకి సంబరాలు చేస్తున్నారా ? అని ప్రశ్నించారు. మా ఆత్మగౌరవం, మా భారతరత్నం, మా కులదైవం అంటూ కొబ్బరికాయలు కొట్టే ఎన్టీఆర్ పుట్టినరోజుకు కూడా ఇలాంటి ఆదేశాలు ఎప్పుడూ ఇవ్వలేదే అన్నారు. రామోజీ ఏమైనా స్వాతంత్ర సమరయోధుడా ? సంఘ సంస్కర్తనా ? చచ్చిపోయి శిక్ష తప్పించుకున్న నేరస్తుడు.. మా నాన్న చచ్చిపోయాడు కాబట్టి ఆయన చేసిన తప్పులతో మాకు సంబంధం లేదని స్వయంగా కొడుకు, కోడలు కోర్టులో పిటిషన్లు వేసి కేసు కొట్టివేయించుకున్నారని గుర్తు చేశారు. ఆర్‌బీఐ మోసం చేసిన దొంగకి ప్రతి సంవత్సరం ప్రజల డబ్బుతో ప్రభుత్వం పుట్టినరోజు చేయటం ఏమిటి ? అని నిలదీశారు. ఇంకెన్నో రోజులు మీ ఆగడాలు.. మీరు చేసే దుశ్చర్యలకు ప్రజలు బుద్ధి చెప్పేరోజులు కూడా దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405